## నోవెల్ కరోన వ్యాధి COVID-19

## నోవెల్ కరోనా అంటే ఏమిటి?

కరోనావైరస్ వ్యాధి (COVID-19) నోవెల్ కరోనావైరస్ వల్ల వస్తుంది, ఇది దగ్గు, జ్వరం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారితీస్తుంది

## కోవిడ్ – 19 వ్యాది లక్షణాలు




## జాగ్రత్తలు తీసుకోండి – మిమ్మల్ని మీరు రక్షించుకోండి

1. దగ్గు మరియు తుమ్ము ఉన్నప్పుడు, మోచేతిని అడ్డుపెట్టి చేతిరుమాలు లేదా టిష్యూతో  నోరు మరియు ముక్కును శుభ్రపర్చండి
2. తరచూ సబ్బు మరియు నీటితో చేతులు కడుక్కోవాలి
3. జ్వరం, దగ్గు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉన్న వారితో సన్నిహిత సంబంధాన్ని నివారించండి
4. మీ కళ్ళు, ముక్కు మరియు నోటిని తాకకుండా ఉండండి
5. మీకు జ్వరం, దగ్గు లేదా కొరోనావైరస్ ప్రభావిత దేశాలు / ప్రాంతాల నుండి ప్రయాణ చరిత్రతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే లేదా అనుమానిత లేదా ధృవీకరించబడిన కోవిడ్ -19 రోగితో సంప్రదించినట్లయితే, మీ సమీప ఆరోగ్య సదుపాయంతో సంప్రదించండి లేదా హెల్ప్‌లైన్ (24x7) నంబర్‌ను సంప్రదించండి.

ఇతరులకు రక్షణగా ఉండండి

కరోనావైరస్ నుండి సురక్షితంగా ఉండండి

104/100

రాష్ట్ర స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) –తెలంగాణ

# కోవిడ్ - 19 నివారణ
## మీ పాత్ర మరియు బాధ్యతలు

### గ్రామస్థాయిలో కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టడంలో సర్పంచ్ మరియు పంచాయతీ సభ్యుల పాత్ర



- గ్రామస్తులలో చేతి శుభ్రతను, వ్యక్తిగత శుభ్రతను ప్రోత్సహించండి.
- గ్రామస్తులు ఇంటికి పరిమితమై ఉండేలా అత్యవసరమై బయటకు వస్తే, ఇతరులతో సామాజిక దూరం పాటించేలా చర్యలు చేపట్టండి.
- ఏదైనా కరోన అనుమానిత కేసు ఉన్నట్లైతే, దాని నియంత్రణ కోసం స్థానిక వైద్య సిబ్బందికి మీ మద్దతును ఇవ్వండి.
- మీ గ్రామంలో కరోనా వైరస్ కేసులను గుర్తించేందుకు, మరియు అనుమానిత కేసులను స్థానిక ఆసుపత్రులకు రిఫర్ చేయడంలో సహకరించండి. ప్రజలు హైరాన పడకుండా, ఏవిధమైన భయాలకు లోను కాకుండా ఉండడానికి కావలసిన సామాజిక మద్దతును కూడకట్టండి.
- పిల్లలకు, మహిళలకు కావలసిన అవసరాలను గుర్తించండి. గ్రామంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా చూడండి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఉన్న కుటుంబాలకు ప్రత్యేకమైన అవగాహన కల్పించండి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో, గ్రామంలో నిత్యావసర వస్తువుల కొరతను నివారించడానికి ప్రణాళిక సిద్ధం చేయండి.
- అన్ని వర్గాల ప్రజలకు, అట్టడుగున ఉండేవారికి ఈ నిత్యావసర వస్తువులు చేరేలా సంబంధిత అధికారులతో కలిసి చర్యలు తీసుకోండి.




### ఏం కమ్యూనికేట్ చేయాలి?

**వాస్తవాలు తెలియజేయండి:** ప్రభుత్వం, యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, మరియు ఎన్. సి. డి. సి. వారు అందించే వాస్తవ సమాచారాన్ని సరైన సమయానికి ప్రజలకు చేరవేయాలి. ఎవరికైనా కోవిడ్-19 వైరస్ సోకినట్లు అనుమానం కలిగితే ఏం చేయాలో స్పష్టమైన సూచనలు ఇవ్వండి. కోవిడ్ వైరస్ వ్యాప్తిని మరియు ఇన్ఫెక్షన్ ను నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న విశ్వసనీయమైన సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలి.



**భయాలను తొలగించండి:** ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, చర్యలను వివరించండి. కోవిడ్-19 వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న నివారణ చర్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయండి.



**ప్రజలు తీసుకోవాల్సిన సురక్షితమైన చర్యలపై అవగాహన కల్పించండి:** పోస్టర్లు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, కరపత్రాలు, తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు మొదలైనవి ఉపయోగించండి. వైరస్ ను నివారించడానికి ప్రజలు తీసుకోవలసిన చర్యలపై (పరిశుభ్రత, నివారణ) అవగాహన కలిగించాలి. మాస్కులు ఎప్పుడు ధరించాలి, ఎప్పుడు పరీక్షలు చేయించుకోవాలి, ఎక్కడ పరీక్షలు చేయించుకోవాలి, ఏదైనా సహాయం లేదా సమాచారం అవసరమైతే ఎవరికి ఫోన్ చేయాలి తదితర విషయాలన్నీ ప్రజలకు తెలిసేలా చేయాలి.



**సమాజంపై దీని ప్రభావాన్ని వివరించండి:** వైరస్ వ్యాప్తి చెందితే సేవలు, రవాణా, పంపిణీ వ్యవస్థ, వివిధ వ్యాపారాలు మొదలైన వాటిపై ఎలాంటి ప్రభావం ఉండవచ్చో వివరించండి. దీన్ని బట్టి ప్రజలు తమ అవసరాలను ప్లాన్ చేసుకుంటారు.

**సామాజిక దూరం యొక్క ఆవశ్యకత గురించి తెలియజేయండి:** వైరస్ వ్యాప్తిని నిరోధించగలిగే వ్యూహంలో అత్యంత ముఖ్యమైనది సామాజిక దూరాన్ని పాటించడం. వ్యక్తులు ఒకరినొకరు కలవకుండా ఆపడం. సామాజిక దూరం మరియు చేతులు శుభ్రంగా కడుక్కోవడం గురించి అవగాహన కల్పించాలి.

## ఎలా కమ్యూనికేట్ చేయాలి?

### సామాజిక మాధ్యమాలను ఉపయోగించడం

- ఎక్కడైనా తప్పుడు సమాచారం, వార్తలు కనిపిస్తే అక్కడికక్కడే వాటిని ఖండించడం.
- అధికారికమైన, నమ్మకమైన సమాచారాన్ని మాత్రమే షేర్ చేయాలి (ప్రభుత్వ వెబ్ సైట్లు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ మొదలైన వారి సమాచారం).
- మీ వద్ద ఉన్న సమాచారం మొత్తాన్ని ఒకేసారి షేర్ చేయవద్దు. అవసరాన్ని బట్టి మరియు మీరు పంపించే వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే షేర్ చేయండి.

### ఐ ఇ సి సామగ్రిని ఉపయోగించండి

- ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశాల్లో పోస్టర్లు అతికించండి (పంచాయతీ కార్యాలయం, బస్ స్టాప్, పాలు అమ్మే దుకాణాలు మొదలైనవి)
- కంటికి కనిపించే ఎత్తులో పోస్టర్లనూ అతికించాలి (పోస్టర్ పైభాగం ఐదు అడుగుల ఎత్తులో ఉండాలి). దీనివల్ల ప్రజలు సులభంగా చదవగలుగుతారు.

### పట్టణాల నుండి వచ్చిన వారి సంరక్షణ మరియు జాగ్రత్తలు

కరోనా వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో పట్టణాలకు వలస వెళ్ళిన వారు తిరిగీ గ్రామాల లోని వారి ఇంటికి వస్తున్నారు. అలాంటి వారెవరైనా మీ కాలనీ లో లేదా గ్రామం లోకి వస్తే, వారిని కనీసం 14 రోజులు ఇంటికే పరిమితం అవ్వమని చెప్పాలి. వారికి ఇంట్లో ఎలా వేరుగా ఉండాలి (home quarantine) తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియూ సూచనలు చెప్పాలి. ఏమైనా సహాయం అవసరమైతే దానిని అందించే ఏర్పాట్లు చేయాలి.




### కరపత్రాలు పంపిణీ చేయండి

- తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు, కోవిడ్-19 వైరస్ కు సంబంధించిన సమాచారంతో కూడిన కరపత్రాలను వీలైనంత త్వరగా ప్రజలకు చేరవేయాలి.
- మీ చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే కరపత్రాలు పంపిణీ చేయాలి.
- పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాల్లో కొన్ని కరపత్రాలను ఉంచండి. వాటిని ప్రజలు ఇంటికి తీసుకు వెళ్ళి చదువుకోవచ్చు.

### కాన్ఫరెన్స్ కాల్స్ నిర్వహించడం

- ఏదైనా ముఖ్యమైన సమాచారాన్ని తెలియజేయాలని అనుకుంటే వాట్సాప్ గ్రూపును తయారు చేయండి, లేదా కాన్ఫరెన్స్ కాల్ చేయండి. దీనివల్ల సమాచారం వేగంగా ఎక్కువమందికి చేరుతుంది.
- హై రిస్క్ కలిగిన వ్యక్తులకు పంపిన సమాచారం గురించి ఆ తర్వాత ఫాలోఅప్ చేస్తూ ఉండాలి. నమ్మకమైన సమాచారాన్ని మాత్రమే తీసుకోవాలని వారికి చెబుతూ ఉండాలి.

**మరింత సమాచారాన్ని కింది సంస్థల నుంచి పొందవచ్చు:**

భారత ప్రభుత్వం (mygov.in)
యూనిసెఫ్ (https://www.unicef.org/coronavirus)
ప్రపంచ ఆరోగ్య సంస్థ (www.who.int)



NIRDPR
CRU Communication Resource Unit — A joint initiative of NIRDPR & UNICEF
World Health Organization India
unicef for every child